క్లుప్తంగా

అలరించిన సినీ సంగీత విభావరి

చిక్కడపల్లి: బాలాజీ ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫౌండేషన్ గ్లోబల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి విశేషంగా ఆకట్టుకుంది. ఆదివారం ఎన్టీఆర్ శతజయంత్సోవాలు, ఎస్.జానకి 85వ పుట్టిన రోజు సందర్భంగా నిర్వాహకులు, ప్రముఖ గాయకులు రామోజీ ఈ సందర్భంగా పలువురు గాయనీ గాయకులతో కలిసి సినీ గీతాలను ఆలపించారు. 'కలల అలలపై తేలెను మనసు మల్లెపూవై' శీర్షికన కార్యక్రమం జరిగింది. రాంబాబు, టీవీరావు, లలితారావు, సరిత, లక్ష్మీరత్నం, లక్ష్మణరావు తదితరులు గీతాలను పాడారు.

న్యాయవాదుల నిరాహార దీక్షను భగ్నం చేయడం సరికాదు

కాచిగూడ: అడ్వకేట్స్ రక్షణ చట్టం కోసం సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ నామాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరహార దీక్ష చేపట్టిన న్యాయవాదులను పోలీసులు అరెస్ట్ చేసి దీక్షను భగ్నం చేయడంపై సౌత్ ఇండియా అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షుడు ఎస్.నాగేందర్ ఓ ప్రకటన ద్వారా ఖండించారు. ప్రజాస్వామ్య బద్ధంగా న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎవరికి ఇబ్బందులు లేకుండా తమ కార్యాలయంలో న్యాయం కోసం న్యాయవాదులు నిరాహార దీక్ష చేపట్టారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ కోసం అడ్వకేట్స్ రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి చట్టం తీసుకొచ్చే వరకు తమ పోరాటం న్యాయబద్ధంగా కొనసాగుతుందన్నారు.

వాల్‌రైటింగ్స్ పూర్తి చేసిన బీజేపీ నేతకు సన్మానం

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ వ్యాప్తంగా విజయవంతంగా బీజేపీ వాల్‌రైటింగ్స్ పూర్తి చేసిన బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల సురేందర్‌ను నగర బీజేవైఎం మాజీ అధ్యక్షులు ఎ.వినయ్ కుమార్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, నవీన్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు దోనేటి సత్యం, నవీన్‌వంజరి, డేవిడ్ ప్రశాంత్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్మార్గంలో నడిపే రచనలు రావాలి



సన్మానిస్తున్న వేణుగోపాలచారి

చిక్కడపల్లి: సమాజాన్ని సన్మార్గంలో నడిపే రచనలు మరిన్ని రావాలని తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం త్యాగరాయగానసభలో జరిగిన కార్యక్రమంలో రచయిత అక్కిరాజు సుందరరామకృష్ణ రచించిన 'సంగీత సాహిత్య సౌరభాలు' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రచనలు సమాజాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ జితేందర్‌రావును సన్మానించారు. సుప్రీం కోర్టు న్యాయవాది మాల్యాద్రి, హీరో కృష్ణసాయి, నిర్వాహకులు మోహన్‌గాంధీ తదితరులున్నారు.

స్ఫూర్తి నింపిన ప్రధాని మన్‌కీ బాత్



సూర్యనగర్‌లో కార్పొరేటర్ కె.రవిచారి

ముషీరాబాద్: బీజేపీ సీనియర్ నాయకులు జి.సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఆర్.నరేష్, నాయకులు బాబు, కౌండిన్య ప్రసాద్, శేషసాయి, దర్గా, నర్సింహ్మారావు, శ్యామ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యనగర్‌లో...

- రాంనగర్ డివిజన్ సూర్యనగర్‌లో జరిగిన ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమానికి రామ్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. గడ్డం నవీన్, గోపి, శ్రీనివాస్ తదితరులున్నారు.

అంబర్‌పేట: డీడీ కాలనీలో కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి ఆధ్వర్యంలో మన్‌కీబాత్‌ను ప్రత్యేకంగా వీక్షించారు. జైస్వాల్ గార్డెన్‌లో బీజేపీ నేతలు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మన్‌కీ బాత్‌ను వీక్షించారు.

'మన్ కీ బాత్' ను తిలకించిన బ్రహ్మకుమారీస్..

కాచిగూడ: బర్కత్‌పురలో ప్రత్యేక స్క్రీన్‌పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్‌తో కలిసి కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తిలకించారు. బీజేపీ నేతలు సంతోష్, కృష్ణకుమార్, వనం రమేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడపై ప్రధాని స్పందనపై కార్పొరేటర్ హర్షం..

చిక్కడపల్లి: గంగాపుష్కరాల సందర్భంగా వారణాసి మానస సరోవర్ ఘాట్‌వద్ద కాశీ–తెలుగు సగమం సభను ఉద్దేశించి, తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజరాజేశ్వరస్వామి దివ్యక్షేత్రంపై ప్రధాని చేసిన ప్రసంగంపై కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేశారు. నగర బీజేవైఎం మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్, నాయకులు ముత్యాలు, కృష్ణప్రసాద్, అభిషేక్, ప్రశాంత్, సంపత్‌యాదవ్, స్థానికులు అమిత్ అగర్వాల్, మురళి, సురేష్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాల్సిన అవసరం ఉందని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవిచారి అన్నారు. బీజేవైఎం ముషీరాబాద్ కన్వీనర్ గడ్డం నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌లింగంపల్లిలో...

- బాగ్‌లింగంపల్లిలోని అంబేద్కర్ కళాశాల వద్ద రాంనగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కె.ఉపేందర్ ఆధ్వర్యంలో మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ నాయకులు శ్రీనివాస్, లత, రమాదేవి, యశ్వంత్, శేఖర్ తదితరులున్నారు.



డీడీ కాలనీలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి



జైస్వాల్‌గార్డెన్‌లో..



గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్



బ్రహ్మకుమారీస్‌తో కార్పొరేటర్ కన్నె ఉమ



బాగ్‌లింగంపల్లిలో ఉపేందర్ తదితరులు

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

కాచిగూడ: బర్కత్‌పుర పీఎఫ్ కార్యాలయం వద్ద ప్రధాన రోడ్డుపై మ్యాన్‌హోల్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ప్రమాదకరంగా మ్యాన్‌హోల్..! అనే శీర్షికతో ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేస్తూ.. ఈ నెల 29న శనివారం సాక్షి దినపత్రికలో వార్తను ప్రచురించింది. దీంతో స్పందించిన అధికారులు మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేపట్టారు.



ప్రధాన రోడ్డుపై మరమ్మతులు చేసిన అధికారులు

కేంద్రం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రారంభించాలి



మాట్లాడుతున్న రాజేందర్ పటేల్‌గౌడ్

కాచిగూడ: ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యకు దూరమవుతున్న బీసీ విద్యార్థుల కోసం దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రారంభించాలని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలలో బీసీ గురుకుల, సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలు, కుల వృత్తుల వారికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. కేంద్రం బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ ప్రశాంత్, భాస్కర్, ప్రదీప్‌గౌడ్, కిశోర్, అనిల్ పాల్గొన్నారు.

యోగా, వ్యాయామంతో ఆరోగ్య పరిరక్షణ



బీఆర్‌ఎస్ నాయకులను సన్మానిస్తున్న నిర్వాహకులు

మలక్‌పేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం యోగా, వ్యాయామం చేయడం అలవర్చుకోవాలని బీఆర్‌ఎస్ అక్బర్‌బాగ్ డివిజన్ అధ్యక్షుడు మంచికంటి జగన్‌గుప్తా అన్నారు. డివిజన్‌లోని ఫంక్షనల్ 55 జిమ్ 5 వార్షికోత్సవం సందర్భంగా శనివారం రాత్రి నిర్వహించిన ఫిట్‌నెస్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నిత్యం బిజీగా ఉండే నగరం జీవితంలో ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టంగ్ ఆఫ్ వార్ పోటీల్లో గెలుపొందిన వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బీ ఆర్‌ఎస్ సీనియర్ నేతలు మద్ది శ్రీధర్‌రెడ్డి, మోహన్‌రావు, పగిళ్ల నర్సింగ్, నిర్వాహకుడు శివ తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సహకారం నూతనత్వం

ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఎ.గోపాలరావు



సీఎండీ గోపాల్‌రావును సన్మానిస్తున్న ఓయూ వీసీ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ పూర్వవిద్యార్థుల సహకారంతో కళాశాలకు నూతనత్వం సంతరించుకుంటుందని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఎ.గోపాలరావు అన్నారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అలుమ్నీ మీట్–2023 ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంజినీరింగ్ కాలేజీలో చదివిన పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సహకారం అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. దేశ, విదేశాలలో స్థిరపడిన పూర్వవిద్యార్థులు గత కొని ఏళ్లుగా అనేక విధాలుగా సహాయం చేస్తున్నారని ఇటీవల కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి కాలరీస్ అధికారులు ఓయూ మైనింగ్ ఇంజినీరింగ్ విభాగానికి రూ.3 కోట్ల ఆర్థిక సాయం, ఈసీఈ విభాగంలో తరగతి గదుల కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని అలుమ్నీ అధ్యక్షులు డాక్టర్. విజయ్‌కుమార్ వివరించారు. ఓయూ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా పూర్వవిద్యార్థుల తమ ఉపన్యాసాలతో విజ్ఞానాన్ని అందించాలని వీసీ ప్రొ.రవీందర్ కోరారు. గత ఏడేళ్లుగా పూర్వ విద్యార్థులు ఇంజినీరింగ్ కాలేజీ అభివృద్ధి చేస్తున్న కృషిని ఓయూ మాజీ వీసీ ప్రొ.రాంచంద్రం అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్, అలుమ్నీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఎంఎస్.వెంకటరామయ్య, సింగరేణి కాలరీస్ ఆపరేషన్ విభాగం డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ ప్రొ.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

'ఆర్య సమాజ్'లో ముగిసిన శిక్షణ

ఉస్మానియా యూనివర్సిటీ: సికింద్రాబాద్ డివిజన్‌లోని మేడిబావి వ్యాసనగర్ ఆర్య సమాజ మందిరంలో ఈ నెల 22 నుంచి 30 వరకు జరిగిన శిక్షణ కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఆర్యవీర్‌దళ్ డైరెక్టర్, ఓయూ అధ్యాపకులు డాక్టర్ ధర్మతేజ అధ్యక్షత వహించగా జాతీయ అధ్యక్షులు స్వామి దేవవ్రత సరస్వతి ముఖ్య అతిథిగా హాజరై ఆర్యవీర్‌దళ్ విశిష్టత గురించి వివరించారు. దేశభక్తి, పితృభక్తి, దైవభక్తితో పాటు కరాటే, కర్రసాము, యోగా తదితర అంశాలలో 200 మంది యువకులకు 9 రోజుల శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అందులో అత్యంత ప్రతిభ కనబరచిన 15 మందిని జూన్ 1 నుంచి 15 వరకు హరియాణలోని రోతక్ జిల్లాలో జరిగే శిక్షణకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ రవీందర్, శ్రీనివాస్, జయరాజ్, ధర్మపాల్, యశ్వంత్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

నూతన సచివాలయ ప్రారంభం.. నేతల సంబురం



సచివాలయంలో మంత్రులతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: తెలంగాణ సచివాలయం ప్రారంభానికి అంబర్‌పేట్ నుంచి పలువురు నాయకులు తరలివెళ్లారు. ఆదివారం ప్రారంభమైన సచివాలయంలో సీఎం కేసీఆర్, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దూసరి శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చర్చిల్లో ప్రార్థనలు..

చిక్కడపల్లి: నూతన సచివాలయానికి అంబేడ్కర్ నామకరణం చేయడంతో పాటు సచివాలయం ప్రారంభం సందర్భంగా ఆదివారం తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్, పాస్టర్స్ అసోసియేషన్ (టీయూసీపీఏం) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో వివిధ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు కె.తిమోతి, ఉపాధ్యక్షులు జోయెల్, ఎం.పురుషోత్తం, రిచర్డ్, జయకుమార్, విల్సన్, హేమలత, శాలిని పాల్గొన్నారు.

దళితులను మోసం చేస్తూ సచివాలయానికి అంబేడ్కర్ పేరు..

కవాడిగూడ: రాష్ట్ర ప్రభుత్వం దళితులను మోసం చేస్తూ సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టడం మోసపూరిత రాజకీయాలకు పరాకాష్ట అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నగేష్‌మాదిగ విమర్శించారు. దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కన్వీనర్ గజ్జల రాజశేఖర్‌తో కలిసి భోలక్‌పూర్‌లో గోవింద్‌నగేష్‌మాదిగ మాట్లాడారు. తెలంగాణలో అవినీతి పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ఈ విషయంపై గవర్నర్ తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. మే 2వ నుంచి 9వ తేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో నిరాహార దీక్షలతో పాటు మే 10 న వేలాది మంది దళితులతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమ శేఖర్‌మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.రాజుమాదిగ, నాయకులు లత, సుజాత, గణేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..

ముషీరాబాద్: తెలంగాణ సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరు పెట్టి ఆదివారం సచివాలయాన్ని ప్రారంభించినందుకు రాంనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు ఆర్.మోజెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన నాయకుడు ముఠా జైసింహ హాజరయ్యారు. బీఆర్‌ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఎర్రం శేఖర్, గోక నవీన్, మురళీ, సంధ్యారాణి, ప్రవీణ్ తదితరులున్నారు.

టీఎన్జీఓ ఆధ్వర్యంలో సత్కారం..

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం సచివాలయంలో టీఎన్జీఓ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సీఎం కేసీఆర్‌ను రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్‌లను కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. టీజీఓ అధ్యక్షురాలు మమత, టీఎన్జీఓ కార్యదర్శి మారం జగదీష్, అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ ముత్యాల సత్యానారాయణగౌడ్ తదితరులున్నారు.

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంత్రులు వి.శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తదితరులను కలిసి పూలబోకే అందజేసి అభినందించారు.
- తెలంగాణ సచివాలయం ఓ అద్భుత కట్టడమని ఇది చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.



సీఎం కేసీఆర్‌తో దూసరి శ్రీనివాస్‌గౌడ్



రాంనగర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భక్తి శ్రద్ధలతో వాసవి మాత జయంత్యుత్సవాలు



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అర్చక స్వాములు



పూజల్లో పాల్గొన్న ఆర్య వైశ్య సంఘం సభ్యులు

చిక్కడపల్లి: వాసవి కన్యకా పరమేశ్వరి జయంత్యుత్సవాలు వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయంలో చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సింగారపు రమేష్, కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, కోశాధికారి శ్రీనివాస్, అదనపు కార్యదర్శి అమర బాల కుమార్ దంపతులతో పూజ కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు రమేష్, ప్రాజెక్ట్ చైర్మన్ రవీందర్, నర్సింహరావు, వరలక్ష్మి, శ్రీరామ్ విజయలక్ష్మి, అర్చకులు బుగ్గలక్ష్మీపతిశర్మ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్: రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు ఆదివారం జెమిని కాలనీలోని సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్షులు సుధాకర్‌గుప్తా, నాయకులు నేటి సత్యనారాయణ, చామాల శ్రీనివాస్, సత్యవర్ధన్, ఎం.ఎల్.నారాయణ, ఎర్రం శ్రీనివాస్‌తో పాటు సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

నల్లకుంట: నల్లకుంట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బాగ్ అంబర్‌పేటలోని సాయిబాబా ఆలయం ధ్యాన మందిరంలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నల్లకుంట, బాగ్ అంబర్‌పేట్ కార్పొరేటర్లు అమృత, పద్మా వెంకట్ రెడ్డి, నల్లకుంట ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, కార్యదర్శి అంజన్‌కుమార్, కోశాధికారి శివకుమార్, కార్యవర్గ సభ్యులతో పాటు సుమారు 600 మంది ఆర్యవైశ్య బంధువులు పాల్గొన్నారు.



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు, సంఘం సభ్యులు



సంప్రదాయ దుస్తుల్లో జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడ – ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య గుర్తు తెలియని వ్యక్తి (50) శనివారం అర్ధరాత్రి పట్టాలు దాటుతుండగా.. రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడి ఒంటిపైన ఆకుపచ్చ రంగు చొక్కా, తెలుపు రంగు ఫ్యాంటు ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా నిరసన

కాచిగూడ: ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద మహిళా రెజ్లర్స్‌పై జరిగిన లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ.. ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం (ఏఐఎంఎస్‌ఎస్) హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎంఎస్‌ఎస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ సి.హెచ్.ప్రమీల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళా రెజ్లర్లకు న్యాయం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇ.హేమలత, సృజన్, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

చైతన్యపురి: సమాజానికి తత్వబోధ చేసి మనకు కాలజ్ఞానాన్ని అందించిన మహాపురుషుడు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గడ్డిఅన్నారం మధురాపురి కాలనీలోని స్వర్ణకార వీధిలో వీరబ్రహ్మేంద్రస్వామి 330వ ఆరాధన మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూల మంత్రహోమం, పూజా కార్యక్రమాల అనంతరం అన్నదానం, సాయంత్రం ఊరేగింపు నిర్వహించినట్లు సంఘం అధ్యక్షుడు శ్రీరామదాసు రవిచారి, ప్రధాన కార్యదర్శి తుడిమళ్ల లవకుమార్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామరంగారెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షుడు వేణుగోపాలచారి, మాజీ అధ్యక్షుడు అనంతాచారి, కోశాధికారి రాగి ఫణి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు శ్రీరామదాసు వెంకటాచారి, సహాయ కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసచారి, బావోజు రవిచారి, ఆరాధన కమిటి సభ్యులు నరసింహాచారి, శ్రీనివాసచారి, రమేష్, శ్రీనివాసచారి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

లింగోజిగూడ: శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 330వ ఆరాధన మహోత్సవాలను ఆదివారం నాగోలు డివిజన్ జైపురి కాలనీలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మెద్దగాని లక్ష్మీప్రసన్న రాంమోహన్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఆమెను శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గీత, నాయకులు గంగాధర్, విష్ణు, సురేందర్ చారి, వెంకటచారి, మల్లికార్జున్, శ్రీనివాసచారి, భీమాచారి, మధుచారి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆటో రిక్షా యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

లిబర్టీ: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో మేడే వేడుకలు నిర్వహించనున్నట్లు ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మేడే పురస్కరించుకుని సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో సభలు సమావేశాలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జంట నగరాల్లో దాదాపు 2 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారని ఆటో కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం తేవాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మీటర్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వం రుణాలు ఇప్పించాలని, అర్హులైన ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో తమ పోరాటం సాగుతుందన్నారు. నగరంలోని ఆటో స్టాండ్‌ల వద్ద జెండాలు ఎగరవేసి సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.